https://teluguislam.net

# 8. ప్రవక్త ముహమ్మద్(స) పిలుపు

# (విశ్వాసం,సత్కార్యాలు)

**సోదరులారా!** ఈనాడు మన కలయిక పరంపర ముగుస్తుంది. ఈ రోజు నా ఎనిమిదవ ప్రసంగంలో ఇస్లామ్ ప్రాధమిక ఆదేశాలను మీ ముందు పెడదామని అనుకున్నాను, అయితే నిస్సందేహంగా ప్రాచీన ధర్మాలన్నీ ఏకత్వ సందేశమే ప్రపంచానికి అందించాయి. అయితే మూడు విధాలుగా అపార్థాలు, భ్రష్టత్వాలు జనించాయి. ఒకటి శారీరక పోలికలు, ఉపమానాలు, రెండవది గుణాలను, ఉనికిని వేరుగా, శాశ్వతంగా భావించుట. మూడవది కర్మల రంగులతో మోసపోవుట. ముహమ్మద్ సందేశం ఈ ముడులను విప్పింది, అపార్థాలను తొలగించింది. వాస్తవాలను విశదపరచింది. అన్నిటి కంటే ముందు పోలిక, ఉదాహరణను తీసుకోండి.

**1.** దైవాన్ని, దైవగుణాల్ని దైవం దాసుని మధ్య సంబంధాల్ని విశదపర్చటానికి ఊహాజనిత భౌతిక పోలికలు, ఉదాహరణలు ఇతర ధర్మాలకు చెందిన అనుచరులు కల్పించినవే. ఫలితంగా అసలు దైవం స్థానంలో ఈ పోలికలు, ఉపమానాలు దైవాలయ్యాయి. ఈ పోలికలు, ఉపమానాలే శరీరంగా మారి విగ్రహాల రూపం ధరించాయి. ఆపై విగ్రహారాధన ప్రారంభమయ్యింది. దైవానికి తన దాసులతో గల ఉదారత, ప్రేమ, ఆదరణలను కూడా పోలికల, ఉపమానాల రంగులో ముంచి ఒక విగ్రహంలా తయారు చేసారు. ఆర్యులు స్త్రీని ప్రేమ దేవతగా భావించేవారు,

అందువల్ల దేవునికి దాసునికి గల సంబంధాన్ని తల్లి, కొడుకు అనే పేరు పెట్టారు. ఫలితంగా దైవం మాతారూపం దాల్చాడు. కొన్ని హిందూ వర్గాలు ఈ ప్రేమకు భార్యాభర్తలుగా మార్చివేసారు. ఫకీర్లు చీరలు, గాజులు ధరించి ఈ వాస్తవాన్ని ఎత్తి చూపారు. రోమీలు, యూనానీలు కూడా స్త్రీరూపంలోనే దైవాన్ని చూపారు. అయితే సామీ జాతుల్లో స్త్రీ గురించి బహిరంగంగా ప్రకటించడం సంస్కృతికి విరుద్ధంగా భావించారు. అందువల్లే కుటుంబానికి యజమాని తండ్రిగా తీర్మానించబడింది. ఈ విధంగా బాబుల్, అసీరియా, సిరియాల శిలల్లో దైవం పురుషుని రూపంలో కనిపిస్తాడు. బనీఇస్రాయీల్ ప్రారంభ కల్పితాల్లో దైవం తండ్రి, దైవదూతలు, మానవులు ఆయన బిడ్డలుగా చూపెట్టటం జరిగింది. బనీఇస్రాయీల్ కు చెందిన కొన్ని గ్రంధాలలో భార్యాభర్తల భ్రమ, దైవం మరియు బనీఇస్రాయీల్ ల మధ్య కూడా కనబడుతుంది. చివరికి బనీ ఇస్రాయీల్ ను, జెరూసలమ్ ను భార్యగా, దైవాన్ని భర్తగా ఊహించడం జరిగింది. అరబ్ లో కూడా దైవం తండ్రిగా, దైవదూతలు ఆయన కుమార్తెలుగా భావించేవారు. ముహమ్మద్ సందేశం ఈ పోలికలను, ఉపమానాలను, పద్ధతులను, నానుడులను పూర్తిగా ఖండించింది. వీటిని ఉపయోగించటం షిర్క్ (సాటికల్పించటం)గా పరిగణించింది. **ఆయనకు పోలినది ఏదీ లేదు** అని బహిరంగంగా ప్రకటించింది. ఈ ఒక్కవాక్యం షిర్క్ కు చెందిన పునాదులన్నిటినీ కదిపివేసింది. ఆ తరువాత ఒక చిన్న సూరహ్ ద్వారా మానవుల పెద్ద భ్రమను తొలగించటం జరిగింది.

قُلْ هُوَ اللهُ اَحَدٌ. اللهُ الصَّمَدُ . لَمْ يَلِدْ وَلَمْ يُولَدْ . وَلَمْ يَكُنْ لَهُ كُفُوًا اَحَدٌ .

(الإخلاص-١-٥)

**ఓ ప్రవక్తా! ఇలా పలుకు, ఆయనే అల్లాహ్, అద్వితీయుడు అల్లాహ్ నిరపేక్షాపరుడు, ఎవరి ఆధారమూ ఎవరి అక్కరా లేనివాడు, అందరూ**

https://teluguislam.net

**ఆయనపై ఆధారపడేవారే, ఆయనకు సంతానం ఎవరూ లేరు, ఆయన కూడా ఎవరి సంతానమూ కాదు, ఆయనకు సరిసమానులు ఎవరూ లేరు.**

**(అల్ఇఖ్లాస్-1-4)**

ఖుర్ఆన్ లోని ఈ చిన్న సూరహ్ లో ఏకత్వం యొక్క పరమార్ధాన్ని విశదపరచడం జరిగింది. దీనివల్ల ఇస్లామ్ ధర్మం అన్ని రకాల అవిశ్వాసాల నుండి పరిశుద్ధ పరచబడింది.

**1. మిత్రులారా!** అంటే దీని అర్ధం ముహమ్మద్ సందేశం దైవం మరియు దాసుని మధ్య ప్రేమ, ఆదరణ, గౌరవం మొదలైన వాటిని త్రెంచి వేసిందని కాదు, వారిద్దరి మధ్య ఉన్న సంబంధాలను మరింతగా ధృడపరచింది. అయితే ఈ సంబంధాలను నెరవేర్చడంలో శారీరక భావనలను, మానవ రూపాలను మాత్రమే కూల్చి వేసింది. దీని దృష్టిలో దైవానికి, దాసునికి మధ్య గల సంబంధం కంటే తండ్రి, తల్లి, కూతురు, భార్యాభర్తల సంబంధం చాలా చిన్నది. ఇటువంటి భావనల్లో ఇస్లామ్ "మీరు మీ తల్లిదండ్రులను గుర్తు చేసినట్లు అల్లాహ్ ను గుర్తుచేయండి. అంతకంటే అధికంగా కూడా" అని బోధించింది. ఇక్కడ దైవప్రీతిని బహిర్గతం చేయడానికి దైవం మీ తండ్రి అని మాత్రం అనలేదు. దైవప్రేమను, తండ్రిప్రేమగా పోల్చటం జరిగింది. అంటే ఇక్కడా శారీరక సంబంధాన్ని తొలగించి, దాని ప్రేమను మిగిల్చి ఉంచింది. అంతేకాదు తండ్రికన్నా దైవాన్నే అధికంగా ప్రేమించాలి. ఇందులోనే అభివృద్ధి ఉంది. విశ్వాసులు అందరికంటే అధికంగా దైవాన్నే ప్రేమిస్తారు. ఎందుకంటే ఇస్లామ్ దైవాన్ని విశ్వతండ్రిగా పేర్కొనదు. విశ్వ సంరక్షకుడు అంటుంది. ఎందుకంటే ఇస్లామ్ దృష్టిలో ప్రభువు స్థానం ఉన్నతమైనది. తండ్రీ కొడుకుల సంబంధం తాత్కాలికం. కాని దైవం దాసుల మధ్య సంబంధం శాశ్వతమైనది. దైవం, తండ్రి కన్నా తల్లి కన్నా అధికంగా తన దాసులను ప్రేమిస్తాడు. అయితే అల్లాహ్(త) ప్రాపంచిక సంబంధాలన్నిటికీ అతీతుడు.

https://teluguislam.net

**2. మిత్రులారా!** ప్రాచీన మతాల్లోని ఏకత్వపు నమ్మకాల్లో అపార్థాలకు రెండవ కారణం గుణగణాలు, అంటే దివ్యగుణాలను దేవుని నుండి వేరుచేసి ఒక ప్రత్యేక ఉనికిగా భావించడం. హిందువుల ధర్మంలో అనేక దేవుళ్ళ అసంఖ్యాక సైన్యం కనబడుతుంది. అసలు ఇది ఈ తప్పటడుగు ఫలితమే. ప్రతి గుణాన్ని వారు ఒక ప్రత్యేక ఉనికిగా భావించారు. ఈ విధంగా ఒకే దేవుడు 33కోట్ల దేవుళ్ళుగా మారి పోయాడు. సంఖ్యను వదలి గుణాల ఉపమానాలను, పోలికలను కూడా వారు శారీరక రూపం కల్పించారు. దేవుని శక్తియుక్తుల గుణాన్ని బహిర్గతం చేయాలంటే వారు చేయి ద్వారా తెలియ పరిచారు. దేవుని శారీరక రూపానికి అనేక చేతులు కల్పించారు. వివేకాన్నీ, బుద్ధీజ్ఞానాలను వివరించదలిస్తే ఒక తలకు బదులు అనేక తలలు కల్పించారు. హిందూ వర్గాల గురించి ఆలోచిస్తే, ఆ ఒక్క విశేష గుణాల శారీరక రూపం ఉనికి ఫలితంగా అనేక వర్గాలుగా విడిపోయారు. దైవానికి మూడు పెద్ద గుణాలు ఉన్నాయి. సృష్టించడం, కొనసాగించడం, నాశనంచేయడం. హిందూ వర్గాలు ఈ మూడు గుణాలను మూడు ప్రత్యేక వ్యక్తులుగా భావించారు. ఈ విధంగా బ్రహ్మ, విష్ణువు, మహేశ్వర్ అంటే సృష్టికర్త, పరిరక్షించేవాడు, నాశనం చేసేవాడు గా కల్పించడం జరిగింది. వీరిని ఆరాధించేవారు మూడు వర్గాలుగా ఏర్పడ్డారు.

క్రైస్తవులు దైవం యొక్క మూడు పెద్ద గుణాలు జీవితం, జ్ఞానం, సంకల్పం మూడు ప్రత్యేక వ్యక్తిత్వాలుగా భావించారు. తండ్రి, రూహుల్ ఖుదుస్, కుమారుడు. ఇలాంటి భావాలే రోమీ, యూనానీ, ఈజిప్టు నమ్మకాల్లోనూ ఉన్నాయి. కాని ముహమ్మద్ సందేశం ఈ మహాపరాధాల తెరను తొలగించింది. నవరంగుల వల్ల మోస పోయి ఒకటిని అనేకంగా భావించటం మానవుని అజ్ఞానం, అమాయకత్వం అవుతుంది. ఖుర్ఆన్ లో సమస్త స్తోత్రాలు సర్వలోకాలకు ప్రభువైన అల్లాహ్ కే చెందుతాయని మంచి గుణాలన్నీ ఆయనవే అని, అల్లాహ్ యే భూమ్యాకాశాల వెలుగని, పేర్కొనటం జరిగింది. అరబ్బులు అల్లాహ్ అని, క్రైస్తవులు రహ్మాన్ అని పిలిచేవారు, ఆయన్ను అల్లాహ్ అని పిలిచినా, రహ్మాన్ అని పిలిచినా ఒకటే,

ఇవన్నీ అల్లాహ్ పేర్లు, మంచి గుణాలు, అల్లాహ్ యే కార్యసాధకుడు బ్రతికించేవాడు, శక్తియుక్తులు గలవాడు. గుర్తుంచుకోండి, ఆయన కరుణామయుడు, క్షమించేవాడు. ఆయనే ఆకాశంలో ప్రభువు, భూమిలోనూ ప్రభువు. ఆయనే వివేకవంతుడు, తెలిసిన వాడూను. ఆయనే వినేవాడు, జ్ఞాని, భూమ్యాకాశాలకు వాటి మధ్య ఉన్నవాటికి ప్రభువు, మీకు నమ్మకమే ఉంటే ఆయన తప్ప ఆరాధ్యులేవరూ లేరు. ఆయనే బ్రతికిస్తాడు, ఆయనే చంపుతాడు, ఆయనే మీ పూర్వీకులకు ప్రభువు. అంటే ఆయనే బ్రహ్మ, ఆయనే విష్ణువు, ఆయనే శివుడు, ఈ మూడు గుణాలు ఒకరివే. అధిక గుణాలు, తేడావల్ల ఒక వ్యక్తి అధిక వ్యక్తులుగా మారడు.

فَلِلّٰهِ الحَمْدُ رَبَّ السَّموٰتِ وَرَبَّ الأَرْضِ رَبُّ العَالَمِينَ .وَلَهُ الكِبْرِيَاءُ فِی السَّموٰتِ وَ الأَرْضِ وَهُوَ العَزِيزِ الحَكِيمِ .(الجاثية-٣٦-٣٧)

**కనుక అల్లాహ్ మాత్రమే స్తుతిపాత్రుడు ఆయన భూమికీ,ఆకాశాలకూ ప్రభువు, సకల లోకాలకూ ప్రభువు, భూమ్యాకాశాలలో ఘనత ఆయనకు మాత్రమే చెందుతుంది. శక్తిమంతుడూ, వివేకవంతుడూ, ఆయన మాత్రమే.(అల్ జాసియహ్-36-37)**

هُوَ الَّذِی لَا اِلٰهَ إِلَّا هُوَ عَالِمُ الغَيْبِ وَالشَّهَادَةَ وَ هُوَ الرَّحْمٰنُ الرَّحِيمُ .هُوَ اللهُ الَّذِی لَا اِلٰهَ إِلَّا هُوَ، الْمَلِكُ القُدُوسُ السَّلَامُ الْمُؤمِنُ المُهَيْمِنُ العَزِيزُ الجَبَارُ المُتَكَبِّرُ، سُبْحٰنَ اللهِ عَمَّا يَصِفُونَ، هُوَ اللهُ الخَالِقُ الْبَارِئ المُصَوِّرُ لَهُ الأَسْمَاءُ الحُسْنٰى ، يُسَبِّحُ لَهُ مَافِی السَّموٰتِ وَ الأَرْضِ، وَهُوَ العَزِيزُ الحَكِيمِ. (الحشر-٢٢-٢٤)

https://teluguislam.net

**ఆయనే అల్లాహ్! ఆయన తప్ప ఆరాధ్యులెవరూ లేరు, గోచర,అగోచర విషయాలన్నీ ఎరిగినవాడు. ఆయనే కరుణామయుడు, కృపాశీలుడు, ఆయనే అల్లాహ్, ఆయన తప్ప ఆరాధ్యులెవరూ లేరు. ఆయన చక్రవర్తి, పరమ పరిశుద్ధుడు, సురక్షితుడు, శాంతి ప్రదాత, సంరక్షకుడు, సర్వాధికుడు, తన ఉత్తరువులను తిరుగులేని విధంగా అమలుపరిచేవాడు, శాశ్వతమైన గొప్పవాడు, ప్రజలు కల్పించే భాగస్వామ్యం వర్తించని పరిశుద్ధుడు, అల్లాహ్ సృష్టి ప్వ్యూహాన్ని రచించేవాడు, దానిని అమలు పరిచేవాడు, ఆపై దాని ప్రకారం రూపకల్పన చేసేవాడు, ఆయనకు మంచి పేర్లు ఉన్నాయి, ఆకాశాలలోనూ భూమిలోనూ ఉన్న ప్రతి వస్తువూ ఆయనను స్మరిస్తుంది, ఆయన సర్వాధికుడు, వివేకవంతుడూను.(అల్ హష్ర్-22-24)**

ఈ గుణాలుగల దైవాన్ని గురించి మనకు కేవలం ముహమ్మద్ సందేశం ద్వారానే తెలిసింది. కాని ఇతరులు దేవుని నుండి గుణాలను వేరుచేసి దేవుని ముక్కలు ముక్కలు చేసి వేసారు. చిట్టచివరి సందేశం ద్వారా ఆయనే అల్లాహ్ అని, ఆయనే చక్రవర్తి అని, ఆయనే పరిశుద్ధుడని, ఆయనే సురక్షితుడని, ఆయనే శాంతి ప్రదాత అని, ఆయనే సంరక్షకుడని తెలిసింది. ఇవన్నీ ఒకే దేవుని గుణాలు, ఆయన ఒకే ఒక్కడు.

**3.** సాటి కల్పించటానికి మూడో కారణం దేవుని అనేక సామర్థ్యాలు, పొరపాటున ప్రజలు "అనేక కార్యాలు నెరవేర్చేవారు అనేక మంది" అని భావించారు. ఒకరు శిక్షిస్తారు, ఒకరు కాల్చుతారు, ఒకరు పోరాడుతారు, ఒకరు ఒప్పందం కుదుర్చుతారు, ఒకరి బాధ్యత ప్రేమించడం, ఒకరు శతృత్వం వహిస్తారు, ఒకరు జ్ఞానం ప్రసాదిస్తారు, ఒకరు ధనం ప్రసాదిస్తారు, ఈ విధంగా ప్రతి పనికి వేర్వేరుగా అనేక మంది దేవుళ్ళు ఉన్నారు. ఈ అమాయకులకు అందరూ ఒకే దేవుని పనులని ఇస్లామ్ తెలియ పరచింది. పనులన్నీ రెండు విధాలుగా ఉన్నాయి. ఒకటి మంచి, రెండు చెడు. మరో విధంగా సత్కార్యాలు, దుష్కార్యాలు. ఒక్కరి వల్లే ఈ

https://teluguislam.net

రెండూ కాలేవు. జర్తస్త్ మతానికి చెందినవారు మంచి పనులకు ఒక దేవుడు ఉన్నాడని, చెడు పనులకు మరో దేవుడు ఉన్నాడని భావిస్తారు. మొదటి దేవుని పేరు యజ్దాన్, రెండవ దేవుని పేరు అహ్రామన్, ప్రపంచాన్ని వారిద్దరి రణరంగంగా భావిస్తారు. ఎందుకంటే వారికి మంచీ చెడుల వాస్తవం తెలియదు.

**మిత్రులారా!** ప్రపంచంలో ఏదీ మంచిదీ కాదు, ఏదీ చెడ్డదీ కాదు, అది మానవుని ఉపయోగించటంలో, వినియోగించటంలో ఉంటుంది. అగ్గి ఉందనుకోండి, దాని ద్వారా వంట చేసినా, ఇంజన్ నడిపినా అది మంచిదౌతుంది. ఒకవేళ దాని ద్వారా ఇతరుల ఇల్లు తగలబెట్టినా, ఇతరులను కాల్చివేసినా అది చెడు అవుతుంది. అసలు అగ్గి అనేది మంచిదీ కాదు, చెడ్డదీ కాదు, మీ వినియోగం దాన్ని మంచి లేదా చెడుగా మారుస్తుంది. అదేవిధంగా కరవాలంకూడా.

అల్లాహ్(త) ఈ విశ్వాన్ని సృష్టించాడు, భూమ్యాకాశాలనూ సృష్టించాడు, ప్రాణులను సృష్టించాడు, వస్తువుల్లో వాటి ప్రత్యేకతలను సృష్టించాడు. అనేక శక్తులు ప్రసాదించాడు. మానవుడు వాటిని చూచి ఆశ్చర్యం వ్యక్తం చేస్తాడు. నేను నా ముఖాన్ని ఈ భూమ్యకాశాలను సృష్టించినవాని వైపు త్రిప్పు కున్నాను. నేను అవిశ్వాసులలోని వాడను కాను, అని స్వీకరిస్తాడు. మరోవైపు ప్రకృతిని చూచి వాటి ప్రత్యేకతలను, వాటి శక్తులను చూచి మానవుడు దేవున్నే తిరస్కరిస్తాడు, భౌతిక పదార్ధాలనే అసలుగా భావిస్తాడు. ఈ ప్రాపంచిక జీవితం తప్ప మరో జీవితం లేనేలేదు, మేము మరణిస్తాము, జీవిస్తాము, మమ్మల్ని కాలం తప్ప మరేదీ చంపదు, అని అంటాడు. ప్రకృతి అద్భుతాలు అందరి ముందూ ఉన్నాయి. అయితే బుద్ధీజ్ఞానాలు అనేకం ఉన్నాయి. వీటిని చూచి కొందరు అల్లాహ్ వైపు మరలుతారు. మరి కొందరు అపమార్గానికి గురవుతారు. వస్తువు ఒకటే కాని మనుషులు రెండు విధాలుగా మారుతున్నారు. అదేవిధంగా దైవసందేశానికి రెండు ఫలితాలు ఉన్నాయి. ఖుర్ఆన్ ను, ఇంజీల్ ను పఠించి, పరికించి ఒక వ్యక్తి సంతృప్తి పొంది రుజుమార్గం పొందుతాడు. రెండవ వ్యక్తి వాటి పట్ల అపార్ధాలకు గురవుతాడు,

వక్రమార్గాన్ని అనుసరిస్తాడు. తిరస్కారానికి వొడిగడతాడు. సందేశం ఒకటే కాని హృదయాలు రెండు, ఈ రెండూ ఒకే దేవునిచే సృష్టింపబడినవే, అంటే సృష్టికర్త ఒక్కడే, అంటే మంచీ చెడు రెండూ ఆయన చేతుల్లోనే ఉన్నాయి. వక్రమార్గం, రుజుమార్గం రెండూ ఆయన చేతుల్లోనే ఉన్నాయి.

يُضِلُّ بِه كَثِيرًا وَ يَهدِى بِهِ كَثِيْرًا وَمَا يُضِلُّ بِهِ إِلَّا الْفاسِقِيْنَ، الَّذِينَ يَنْقُضُونَ عَهْدَ اللهِ مِنْ بَعْدِ مِيثَاقِهِ وَ يَقْطَعُونَ مَا اَمَرَ اللهُ بِهِ اَنْ يُوصَلَ وَ يُفْسِدُونَ فِى الأَرْضِ أُولِئِكَ هُمُ الخسِرُونَ. (البقرة-٢٧●٢٦)

**అల్లాహ్(త) దీని ద్వారా ఎంతో మందిని వక్రమార్గానికి గురిచేస్తాడు, ఇంకెంతో మందికి రుజుమార్గం ప్రసాదిస్తాడు, అయితే పాపాత్ములనే అల్లాహ్(త) వక్రమార్గానికి గురిచేస్తాడు. అల్లాహ్ వాగ్దానాలను దృఢపరచిన తరువాత భంగపరిచేవారు, కలిపి ఉంచండి అని అల్లాహ్ ఆదేశించిన దాన్ని త్రెంచేవారు, ఇంకా భూమిలో కల్లోలాన్ని రేకెత్తించేవారు వాస్తవంగా నష్టపడేవారు వీరే.(అల్ బఖరహ్-26,27)**

ఈ వాక్యాల్లో రుజుమార్గం వక్రమార్గం రెంటికీ మూలం ఆయనే అని, కాని వాటికి పాల్పడేది మీరే అని విశదపర్చబడింది. అంటే పాపాలు చేసింది మీరు, సంబంధాలను త్రెంచింది మీరు, కల్లోలాన్ని సృష్టించింది మీరు, అవిశ్వాసానికి గురైతే అంధకారం అలుముకుంది. అంధకారం ముందు, పాప కార్యాలు తర్వాత రాలేదు. అల్లాహ్(త) మానవుణ్ని సృష్టించాడు, రెండు మార్గాలను చూపాడు, ఇది స్వర్గానికి పోయే మార్గం అని, అది నరకానికి పోయే మార్గం అని.

اِنّا هَدَيْنَاهُ اَلسَّبِيْلَ اِمَّا شَاكِرًا وَّ اِمَّا كَفُوْرًا. (الدهر-٣)

**మేము అతనికి రెండు మార్గాలను చూపాము, కృతజ్ఞులుగా ఉండవచ్చు, కృతఘ్నుతకూ పాల్పడవచ్చు.(అద్దహ్ర్-3)**

اَللہ رَبُّکُمْ خَالِقُ کُلِّ شَیٍٔ لاَ اِلٰہَ اِلاَّ ھُوَ

**అల్లాహ్ యే మీ ప్రభువు, ప్రతి వస్తువుకూ ఆయనే సృష్టికర్త, ఆయన తప్ప ఆరాధ్యులేవరూ లేరు.**

وَاللّٰہ خَلَقَکُمْ وَمَا تَعْمَلُوْنَ

**అల్లాహ్ మిమ్మల్ని మీరు ఆచరించే దానినీ సృష్టించాడు.**

اَعْطٰی کُلَّ شیٍٔ خَلَقَہُ ثُمَّ ھَدی

**ఆయన ప్రతి ప్రాణికీ అన్నీ ఏర్పాట్లు చేసాడు, ఆపై రుజుమార్గం ప్రసాదించాడు.**

అల్లాహ్ ప్రసాదించిన వనరులను సన్మార్గం మంచిగా, వక్రమార్గం చెడుగా వాడుకుంటున్నారు, చెడును అవలంభిస్తే వక్రమార్గం తిరస్కారం, మంచిని అవలంభిస్తే రుజుమార్గం, విధేయత అవుతుంది. ఎందుకంటే అన్నిటినీ సృష్టించినవాడు ఆ అల్లాహ్ యే.

هَلْ مِنْ خَالِقٍ غَیْرَ اللهِ یَرْزُقُکُمْ مِنَ السَّمَاءِ وَ الأَرْضِ لاَ اِلٰہَ إِلاّ ھُوَ فَأَنّٰی تُؤفَکُوْنَ.

(فَاطِر-۳)

**అల్లాహ్ తప్ప ఇంకెవరైనా ఆరాధ్యులు ఉన్నారా? ఆయనే మీకు ఆకాశం నుండి భూమి నుండి ఉపాధి ఇస్తున్నాడు. ఆయన తప్ప ఆరాధ్యులేవరూ లేరు. మరి మీరు ఎటు తరిమివేయబడుతున్నారు.(ఫాతిర్-3)**

https://teluguislam.net

ثُمَّ اَوْرَثْنَا الْكِتَابَ الَّذِيْنَ اصْطَفَيْنَا مِنْ عِبَادِنَا فَمِنْهُمْ ظَالِمٌ لِنَفْسِهِ وَ مِنْهُمْ مُقْتَصِدٌ وَ مِنْهُمْ سَابِقٌ بِالْخَيْرَاتِ بِإِذْنِ اللهِ .(فَطِرْ-٣٢)

**ఆ తరువాత మేము వారిని ఆ గ్రంథానికి వారసులుగా చేసాము. వారిని మేము తన దాసులలో నుండి ఎన్నుకున్నాము. వారిలో కొందరు తమ్ముతాము నష్టపరచుకుంటారు. మరికొందరు మధ్యస్థ మార్గాన్ని అవలంభిస్తారు. మరికొందరు సత్కార్యాల్లో చురుకుగా ముందు ఉంటారు.(ఫాతిర్-32)**

وَمَا اَصَابَكُمْ مِنْ مُصِيْبَةٍ فَبِمَا كَسَبَتْ اَيْدِيْكُمْ وَ يَعْفُو عَنْ كَثِيْرٍ.(الشورى-٣٠)

**మీకు వచ్చే కష్టనష్టాలు మీ చేతులు సంపాదించుకున్నవే, అయితే చాలా విషయాలను ఆయన క్షమించివేస్తూ ఉంటాడు.(అష్షూరా-30)**

فَاَلْهَمَهَا فُجُوْرَهَا و تَقْوَاهَا ، قَدْ اَفْلَحَ مَنْ زَكَّهَا ، وَ قَدْ خَابَ مَنْ دَسَاهَا.(الشمس-٨-١٠)

**ప్రతిప్రాణికీ అల్లాహ్ దాని పుణ్యాలను, పాపాలను తెలియపరిచాడు, తన్నుతాను కాపాడుకున్నవాడు సాఫల్యం పొందుతాడు, తన్నుతాను పాపాలకు గురిచేసుకున్నవాడు నష్టపోతాడు. (అష్షమ్స్-8-10)**

**4.** దైవారాధన ప్రతి మతంలో ఉండేది ఉంది. ప్రాచీన ధర్మాల్లో శరీరాన్ని కష్టపెట్టటమే ఆరాధనగా భావించేవారు. శరీరాన్ని ఎంత కష్టపెడితే అంత పుణ్యం లభిస్తుందని హృదయం అంత పరిశుద్ధంగా మారుతుందని భావించబడేది. దీని ఫలితంగానే హిందువుల్లో తపస్సు, క్రైస్తవుల్లో వైరాగ్యం ప్రారంభమయింది. అనేక శ్రమలతో కూడిన పనులు ఉనికిలోనికి వచ్చాయి. వీటివల్ల దైవప్రీతి పొందగలమని

https://teluguislam.net

భావించడం జరిగింది.కొందరు జీవితాంతం స్నానానికి దూరంగా ఉంటారు. కొందరు జీవితాంతం గుహలో కూర్చొని ఉంటారు. కొందరు జీవితాంతం ఎండలో నిలబడి ఉంటారు. వీటినే ఆరాధనగా భావిస్తారు. ఇస్లామ్ కు ముందు దైవసాన్నిహిత్యాన్ని పొందే మార్గాలు ఇవే అని భావించేవారు. ముహమ్మద్ సందేశం వచ్చి మానవులను ఈ కష్టాల నుండి గట్టెక్కించింది. ఇవి ఆరాధనలు కావని శారీరక వ్యాయామాలని తెలిపింది. మన దైవానికి శారీరక రూపం కాదు, హృదయం రంగు చాలా ఇష్టం, శక్తికి మించిన కష్టం ఇస్లామ్ లో లేనేలేదు.

لاَ يُكَلِّفُ اللهُ نَفْساًاِلاَّ وُسْعَهَا.(البقرة-﴿٢٨٦﴾)

**అల్లాహ్(త) ఏ ప్రాణికీ దాని శక్తికి మించిన పని గురించి ఆదేశించడు.(అల్ బఖరహ్-286)**

وَ رُهْبَانِيَةَ اِبْتَدَعُوا هَا ماَ كَتَبْنَا هَا عَلَيْهِمْ.(الحديد-﴿٢٧﴾)

**సన్యాసత్వాన్ని వారు ధర్మంలో చేర్చుకున్నారు, కాని మేము దాన్ని వారిపై విధించలేదు.(అల్ హదీద్-27)**

لاَ مَرْوَةَ فِى الاِسْلامِ.(ابوداوْد)

**ఇస్లామ్ లో సన్యాసత్వం లేదు.(అబూదావూద్)**

قُلْ مَنْ حَرَّمَ زِيْنَةَ اللهِ الَّتِى اَخْرَجَ لِعِبَادِهِ.(لأعراف-﴿٣٢﴾)

**ఇలా పలుకు! అల్లాహ్(త) తన దాసుల కొరకు ఏర్పాటు చేసిన భోగభాగ్యాలను నిషేధించింది ఎవరు?(అల్ఆరాఫ్-32)**

https://teluguislam.net

يآيها النَّبِيُّ لِمَ تُحَرِّمُ مَا اَحَلَّ اللهُ لَكَ.(التحريم-١)

**ఓ ప్రవక్తా! అల్లాహ్ నీ కొరకు ధర్మసమ్మతం చేసిన దాన్ని నీవెందుకు నిషేధిస్తున్నావు?(అత్తహ్రీమ్-1)**

إنَّ الَّذِيْنَ يَسْتَكْبِرُونَ عَنْ عِبَادَتِي سَيَدْخُلُونَ جَهَنَّمَ دَاخِرِيْنَ.(المؤمن-٦٠)

**నా ఆరాధనను తిరస్కరించి అహంకారంగా ప్రవర్తించిన వారిని నీచాతి నీచమైన స్థితిలో నరకంలో పడవేస్తాను.(అల్ మూమిన్-6)**

يآايُّهَاالنَاسُ اعْبُدُوا رَبَّكُمُ الَّذِى خَلَقَكُمْ وَالَّذِيْنَ مِنْ قَبْلِكُمْ لَعَلَّكُمْ تَتَّقُونَ. (البقرة-٢١)

**ఓ ప్రజలారా ! మీరు మీ దైవాన్నే ఆరాధించండి, ఆయనే మిమ్మల్నీ, మీ పూర్వీకులనూ సృష్టించాడు. మీరు దైవభీతి పరులుగా మారాలని.(అల్ బఖరహ్-21)**

إنَّ الصَّلاَةَ تَنْهى عَنِ الفَحْشَاءِ وَ المُنْكَرِ.(العنكبوت-٤٥)

**నిస్సందేహంగా నమాజ్ అశ్లీల కార్యాల నుండి, చెడు నడతల నుండి వారిస్తుంది.(అల్అన్కబూత్-45)**

يآايُّهَاالذِيْنَ آمَنُوكُتِبَ عَلَيْكُمُ الصِيَامُ كَمَا كُتِبَ عَلَى الَّذِيْنَ مِنْ قبْلِكُمْ لَعَلَّكُمْ تَتَّقُوْنَ. (البقرة-١٨٣)

https://teluguislam.net

ఓ విశ్వాసులారా! మీ పూర్వీకులపై విధించబడినట్టు మీపై కూడా ఉపవాసాలు విధించబడ్డాయి, మీలో దైవభీతి జనించాలని.(అల్ బఖరహ్-183)

لِيَشْهَدُوا مَنَافِعَ لَهُمْ وَيَذْكُرُوا اسْمَ اللهِ فِي اَيَّامٍ مَعْلُومَاتٍ عَلّى مَا رَزَقَهُمْ مِنْ بَهِيْمَةِ الأَنْعَامِ. (الحج-٢٨)

వారు తమ కొరకు ఇక్కడ ఉంచబడిన ప్రయోజనాలను చూసుకోవాలని, అల్లాహ్ వారికి ప్రసాదించిన పశువులకు కృతజ్ఞతగా కొన్ని నిర్ణీత దినాలలో ఆయన పేరును స్మరించాలని.(అల్ హజ్జ్-28)

الَّذِى يُؤْتِى ماَله يَتَزَكَّى وَماَ لِأَحَدٍ عِنْدَهُ مِنْ نِعْمَةٍ تُجْزَئ إلاَّ ابْتَغاء وجْهِ رَبِّهِ الأَعْلَى. (الليل-١٨-٢٠)

పరిశుద్ధుడు కావటానికి తన సంపదను ఖర్చుచేసే పరమ దైవభీతిపరుడు దానికి దూరంగా ఉంచ బడతాడు. అతనికి ఎవ్వరూ ఏ విధమైన ఉపకారం చేయలేదు. దానికి అతను బదులు తీర్చేందుకు, అతను కేవలం మహోన్నతుడైన తన ప్రభువు ప్రసన్నతను పొందటానికి మాత్రమే ఈ పని చేసాడు, ఆయన తప్పకుండా సంతోషిస్తాడు.(అల్లైల్-18-20)

اَلنِّكَاحُ مِنْ سُنَّتِي وَ مَنْ رَغِبَ عَنْ سُنَّتِي فَلَيْسَ مِنِّي .(ابن ماجه)

నికాహ్ నా సాంప్రదాయం, నా సాంప్రదాయాన్ని తిరస్కరించినవాడు మావాడు కాడు.(ఇబ్నుమాజ)

وَ الَّذِينَ يَقُولُونَ رَبَّنَا هَبْ لَنَا مِنْ اَزْوَاجِنَا وَ ذُرِّيّتِنَا قُرَّةَ اَعْيُنٍ.(الفرقان-٧٤)

https://teluguislam.net

**వారు ఇలా ప్రార్థిస్తూ ఉంటారు, మా ప్రభూ మాకు మా భార్యల ద్వారానూ మా సంతానం ద్వారానూ కంటి చలువను ప్రసాదించు.(అల్ ఫుర్ఖాస్-74)**

ఆరాధనల్లో ఒక ఆరాధన ఖుర్బానీ కూడా ఉంది. ప్రజలు తమ్ము తాము దేవతలపై త్యాగం చేస్తారు. తమ సంతానాన్ని తమ సొత్తుగా భావించి బలిస్తారు. దేవతలకు రక్తపు చుక్కలు సమర్పించు కుంటారు. ఖుర్బానీ ఇవ్వబడిన జంతువు మాంసం కాల్చివేయబడేది. దాని పొగ దేవతలకు సంతోషపరిచేది. అందువల్లే యూదులు మాంసాన్ని కాల్చేవారు. కాని ముహమ్మద్(స) అసలు ఖుర్బానీ ఉద్దేశం ఏమిటి అనేది వివరించారు. ఆయన సందేశం మానవుల సమర్పణను అరికట్టింది. జంతువుల ఖుర్బానీని కొనసాగించింది. ఈ ఖుర్బానీలో రక్తపు చుక్కలు చల్లే అవసరం లేదు. మాంసం కాల్చే అవసరం అంతకన్నా లేదు. అసలు ఖుర్బానీ ఉద్దేశం ఏమిటంటే,

وَالبُدُنَ جَعَلْنَاهَا لَكُمْ مِنْ شَعَائِرِ اللهِ لَكُمْ فِيْهَا خَيْرٌ فَاذْكُرُوا اسْمَ اللهِ عَلَى صَوَافٍ، فَاِذَا وَجَبَتْ جُنُوبُهَا فَكُلُوا مِنْهَا وَاَطْعِمُوا القَانِعَ وَالمُعْتَرَّ، كَذَلِكَ سَخَّرْنَاهَا لَكُمْ لَعَلَّكُمْ تَشْكُرُونَ، لَنْ يَنَالَ اللهَ لُحُومُهَا وَلاَ دِمَائُهَا، وَلَكِنْ يَنَالُهُ التَّقْوى مِنْكُمْ ، كَذَلِكَ سَخَّرَهَا لَكُمْ وَلِتُكَبِّرُوا اللهَ عَلَى مَا هَدَكُمْ وَ بَشِّرِ المُحْسِنِينَ.(الحج-٣٧)

**ఒంటెలను మేము మీ కొరకు అల్లాహ్ చిహ్నాలలో చేర్చాము. మీకు వాటిలో మేలు ఉన్నది. కనుక వాటిని నిలబెట్టి వాటిపై అల్లాహ్ పేరును స్మరించండి. వాటి వీపులు నేలపై ఆనినపుడు వాటిలో నుండి స్వయంగానూ తినండి, అడిగే వారికి, అడగని వారికి తినిపించండి. తమ అవసరాలకు అడిగే వారికి తినిపించండి. ఈ విధంగా మేము జంతువులను మీకు వశపరిచాము. మీరు**

https://teluguislam.net

**కృతజ్ఞతలు తెలుపుకుంటారని, వాటి మాంసమూ, వాటి రక్తమూ అల్లాహ్ కు చేరవు, కాని మీ భయభక్తులు ఆయనకు చేరుతాయి. ఆయన వాటిని మీకు ఈవిధంగా వశపరిచాడు. ఆయన ప్రసాదించిన మార్గదర్శకత్వానికి మీరు ఆయన గొప్పతనాన్ని చాటేందుకు, ఓ ప్రవక్తా, సత్కార్యాలు చేసేవారికి శుభవార్త వినిపించు.(అల్ హజ్జ్-37)**

ఖుర్బానీ యొక్క ఒక తప్పుడు భావన మానవుని ప్రాణం అతని సొత్తని, అదే విధంగా అతడి సంతానం ప్రాణాలు కూడా అతడి సొత్తని, అతడి భార్య ప్రాణాలు కూడా అతడి సొత్తని, క్రొత్త సమస్యను తెచ్చి పెట్టింది. ఈ తప్పుడు భావన ఆత్మహత్య, కుమార్తె హత్య, సంతాన హత్య, భార్య హత్య(సతి) అనే మానవ సంహరణ ఆచారాలను జనింపజేసింది. ముహమ్మద్ సందేశం వీటన్నిటినీ నేలమట్టం చేసింది. అందరి ప్రాణాలూ అల్లాహ్ సొత్తు అని, ఒక ప్రామాణికతను చూపించింది. వాటిని దైవాదేశం ప్రకారమే తీయాలని ఆదేశించింది. అందువల్లే అల్లాహ్ తప్ప ఇతరుల పేర జిబహ్ చేయబడిన జంతువును తినటాన్ని నిషేధించింది. ఆత్మహత్య చేసుకున్న వారికి స్వర్గాన్ని నిషేధించడం జరిగింది. ఇస్లామీయ ప్రపంచం తప్ప మిగతా ప్రాంతాలన్నిటిలో చివరికి యూరప్, అమెరికాల్లో కూడా కష్టాల నుండి గట్టెక్కడానికి ఆత్మహత్యను ఒక మంచి ఉపాయంగా భావిస్తారు. చట్టం దీన్ని నిషేధించాలని ప్రయత్నిస్తుంది. కాని వారించలేకపోతుంది. ఎందుకంటే ప్రతివ్యక్తి తన ప్రాణం తన సొత్తుగా భావిస్తున్నాడు. ఈ చర్య వల్ల కష్టాలూ, ఆపదలూ దూరమౌతాయని, మరణానంతర జీవితం లేదని, ఉన్నా మనల్ని విచారించటం జరగదని భావించడం జరుగుతుంది. అయితే ప్రాణం మనది కాదని అది దేవునిదని, ఆత్మహత్యల ద్వారా కష్టాలు వదిలించుకోవటం తప్పుడు అభిప్రాయం అని, ఈ విధంగా కష్టాలకు దూరం అయితే మరణానంతరం అంతకంటే కఠినమైన కష్టాలకు గురికావలసి వస్తుందని ముహమ్మద్ సందేశం తెలియపరచింది.

https://teluguislam.net

وَلَا تَقْتُلُوا النَّفْسَ الَّتِي حَرَّمَ اللهُ اِلَّاَ بِالْحَقِّ وَلَا تَقْتُلُوا اَنْفُسَكُمْ اِنَّ اللهَ كَانَ بِكُمْ رَحِيْمًا ، وَمَنْ يَفْعَلْ ذَلِكَ عُدْوَانًا وَ ظُلْمًا فَسَوْفَ نُصْلِيهِ نَارًا.(النساء-٣٠)

**నిషేధించిన ప్రాణాన్ని హత్య చేయకండి, న్యాయంగా తప్ప మిమ్మల్ని మీరు హత్య చేసుకోకండి, ఎందుకంటే అల్లాహ్ మీ పట్ల కారుణ్యం కలిగి ఉన్నాడు, ఒకవేళ ఎవరైనా అలా చేస్తే, అతన్ని నరకం లోనికి నడిపిస్తాము.(అన్నిసా-30)**

అరబ్ లో కూతురి హత్యలు కొనసాగేవి. భారతదేశానికి చెందిన రాజకుమారుల్లో కూడా ఈ ఆచారం ఉండేది. ఇతర దేశాల్లోనూ ఈ ఆచారం ఉండేది. అరబ్ లో మరీ క్రూరంగా ఉండేది. ఆడబిడ్డలను సజీవంగా ఖననం చేసేవారు. ముహమ్మద్ (స) సందేశం యొక్క ఒక్క వాక్యం ఈ మూఢాచారాన్ని ఖండించింది.

وَاِذَا المَوْؤُدَةُ سُئِلَتْ بِاَيِّ ذَنْبٍ قُتِلَتْ.(التكوير-٩-٨)

**ఆరోజు సజీవంగా పూడ్చిపెట్టబడిన అమ్మాయిని అడగటం జరుగుతుంది. ఏపాపం కారణంగా చంపబడిందని ప్రశ్నించడం జరుగుతుంది.(అత్తక్వీర్-8,9)**

తన సంతానాన్ని హత్య చేయటం అరబ్ లో నేరంగా భావించబడేది కాదు. ఈనాడు కూడా అనేక మంది పసిబిడ్డలు చంపబడుతున్నారు. దేశంలో పంటలు తక్కువగా ఉన్నాయని, జనాభాను నియంత్రించాలని ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేస్తున్నాయి. అరబ్బుల్లో, ఇతరుల్లో అబార్షన్ చేయించినా, హత్యకు సంబంధించిన చట్టం ఏమీ చేసేదికాదు. యూనాన్ లో పుట్టిన బిడ్డ బలహీన మైనదైతే చంపేవారు. ఆ బిడ్డను కొండపై నుండి విసిరి చంపేవారు. ఈనాడు కూడా బర్త్ కంట్రోల్ పేరుతో ఇదే జరుగుతుంది. ముహమ్మద్ సందేశం ఉపాధి ఎవరూ ఎవరికీ ఇవ్వలేరని, అందరికీ అల్లాహ్ యే ప్రసాదిస్తాడనే వాస్తవాన్ని తెలిపింది.

https://teluguislam.net

وَمَا مِنْ دَابَّةٍ فِي الأَرضِ اِلاَّ عَلَى اللهِ رِزْقُهَا.(هود-٦)

**భూమిపై ఉన్న ప్రతి ప్రాణి ఉపాధి బాధ్యత అల్లాహ్ పైనే ఉంది.(హూద్-6)**

وَلَا تَقْتُلُوا اَوْلَادَكُمْ خَشْيَةَ اِمْلَاقٍ نَحْنُ نَرْزُقُهُمْ وَ اِيَّاكُمْ ، اِنَّ قَتْلَهُمْ كَانَ خَطْءًا كَبِيْرًا. (الإسراء-٣١)

**పేదరికం వల్ల మీ సంతానాన్ని చంపుకోకండి,మేము వారికీ, మీకూ ఇద్దరికీ ఉపాధి ప్రసాదిస్తాము. నిస్సందేహంగా వారిని చంపడం మహాపాపం.(అల్ ఇస్రా-31)**

మహా పాపకార్యాల్లోని ఈ మహా పాపం ప్రవక్త(స)ను తిరస్కరించిన జాతిలో కూడా ఉండేది. ప్రజలు దైవదాసుల మధ్య వంశం, కులం, ధనం, రంగు మొదలైన బేధాలను ఏర్పరచు కున్నారు. భారతదేశం ప్రారంభం నుండి ఈనాటి వరకు తాను తప్ప ఇతరులందరినీ అపరిశుభ్రమైనవారుగా పరిగణించింది. తనను నాలుగు వర్గాలుగా విభజించి గౌరవమర్యాదల క్రమబద్ధతను ఏర్పరచింది. క్షూద్రులకు ధర్మాధికారాలు ఉండేవికావు. ప్రాచీన ఈరాన్ లో కూడా ఈ నాలుగు జాతులే ఉండేవి. రోమన్లు తమను పాలకులుగా, ఇతరులను దాసులుగా భావించేవారు. బనీఇస్రాయీల్ కేవలం తామే దైవ కుమారులమని, ఇతరులందరూ నీచులని తీర్మానించారు. తమ జాతిలో కూడా తరగతులను ఏర్పరచుకున్నారు. అంత ఎందుకు యూరప్ తన సంస్కృతి, మానవతా వాదం, సమానత్వం గురించి వాదించినా దాని పరిస్థితి కూడా ఎలా ఉంది?

తెల్లవారు తమ్ముతాము పెత్తందార్లుగా, అధికారులుగా భావించారు. నల్లవారు వారికి సమానులు కారని పరిగణించేవారు. ఆసియా ప్రజలు ప్రయాణంలో కూడా వారితో పాటు ఒకేచోట కూర్చోలేరు. కొన్ని దేశాలలో వారి కాలనీలలో

నివసించలేరు కూడా. వారికి వర్తించిన హక్కులు వీరికి వర్తించవు. అమెరికాలోని మానవతా వాదుల దృష్టిలో అక్కడి నల్లవారికి జీవించే హక్కు కూడా లేదు. ఆఫ్రికాలో హబషీలకు, భారతీయులకు కూడా మానవహక్కులు సరిగా వర్తించేవికావు. ఈ తేడా, తారతమ్యాలు ప్రాపంచిక విషయాల్లోనే కాదు, ఆరాధనాలయాల్లో కూడా ఉండేవి. తెల్లవారి ఆరాధనాలయాలు వేరు, నల్లవారి ఆరాధనాలయాలు వేరు. ఇద్దరూ ఒకేచోట దేవుని ముందు తల దించలేరు. ముహమ్మద్ సందేశం వీటన్నిటినీ రూపుమాపింది. ఇస్లామ్ లో అందరూ సమానమే. ధనసంపదలు, రంగు, వంశం, కుటుంబం మొదలైనవి ప్రజల మధ్య తారతమ్యాల్ని సృష్టించలేవు. మక్కా విజయంనాడు ఖురైషులందరూ కాబా దగ్గర నిలబడి ఉన్నారు, ప్రవక్త(స) వారినుద్దేశించి ఇలా అన్నారు,

يَا مَعْشَرَ قُرَيْشٍ اِنَّ اللهَ قَدْ اَذْهَبَ عَنْكُمْ نَخْوَةَ الجَاهِلِيَّةِ وَ تُعَظِّمُهَا بِالآبَاءِ،

النَّاسُ مِنْ آدَمَ وَآدَمَ مِنْ تُرَابٍ .(ابن هشام)

**ఓ ఖురైష్ ప్రజలారా ! అజ్ఞాన కాలపు అహంకారాన్ని, వంశగర్వాన్ని అల్లాహ్ రద్దుచేసాడు. మానవులందరూ ఆదమ్ సంతతి, ఆదమ్ మట్టిద్వారా సృష్టించబడ్డారు.(ఇబ్నెహిషామ్)**

హజ్జతుల్ విదాలో ఇలా ఉపదేశించారు:-

لَيْسَ لِلْعَرَبِي فَضْلُ عَلى الأَعْجَمِى وَ لَيْسَ للأَعْجَمِى فَضْلُ عَلى العَرَبِي، كُلُّكُمْ اَبْنَاءُ آدَمَ وَ آدَمَ مِنْ تُرَابٍ.(مسند احمد)

https://teluguislam.net

**అరబ్బులకు ఇతరులపై, ఇతరులకు అరబ్బులపై ఎటువంటి ప్రాధాన్యత లేదు, మీరంతా ఆదమ్ సంతానం, ఆదమ్ మట్టి ద్వారా సృష్టించబడ్డారు.(ముస్నద్ అహ్మద్)**

ముహమ్మద్ దైవవాణి మానవులందరినీ ఉద్దేశించి ఇలా పేర్కొంది:-

يآ اَيُّهَا النَّاسُ اِنَّا خَلَقْنكُمْ مِنْ ذَكَرٍ وَ اُنْثَى وَ جَعَلْنكُمْ شُعُوبًا وَ قَبَاۤئِلَ لِتَعَارَفُوا

اِنَّ اَكْرَمَكُمْ عِنْدَ اللهِ اَتْقكُمْ.(الحجرات-۞١٣)

**మానవులారా! మేము మిమ్మల్ని ఒకే ఆడ,మగ జంట నుండి సృష్టించాము.మీరు ఒకరినొకరు పరిచయం చేసుకునేందుకు మిమ్మల్ని జాతులుగానూ, తెగలుగానూ చేసాము. వాస్తవానికి మీలో అందరికంటే అధికంగా భయభీతులు గలవాడే అల్లాహ్ దృష్టిలో ప్రీతిపాత్రుడు.(అల్ హుజురాత్-13)**

మరో ఆదేశం:-

وَمَا اَمْوَالُكُمْ وَلَا اَوْلَا دُكُمْ بِالَّتِي تُقَرِّبُكُمْ عِنْدَنَا زُلْفى اِلَّا مَنْ آمَنَ وَ عَمِلَ

صَالِحًا فَاُلَئِكَ لَهُمْ جَزَآءُ الضِّعْفِ بِمَا عَمِلُوا.(سبا-۞٣٨●۞٣٧)

**మిమ్మల్ని మాకు దగ్గర చేసేది మీ సంపద గానీ, మీ సంతానంగానీ కాదు. అయితే విశ్వసించి సత్కార్యాలు చేసేవారు మాత్రమే, ఇటువంటి వారికే తాము చేసిన దానికి రెట్టింపు ప్రతిఫలం లభిస్తుంది.(సబా-37,38)**

ముస్లిములందరినీ పరస్పర సోదరులుగా పరిగణించింది. ప్రవక్త(స) హజ్జతుల్ విదా సందర్భంగా లక్షకు పైగా ఉన్న సమూహం ముందు ఒక ముస్లిమ్

https://teluguislam.net

మరో ముస్లిమ్ కు సోదరుడని ప్రకటించారు. ఈ సమానత్వం, సోదరభావం అంతకు ముందు ఉన్న తేడాలన్నిటినీ పటాపంచలు చేసివేసింది. దేవుని దయవల్ల మీరందరూ సోదరులుగా మారిపోయారు అని ఆదేశించడం జరిగింది. దైవ గృహంలో ఎటు వంటి తేడా లేదు. వంశాల, కుటుంబాల తేడా లేదు. వృత్తుల, పదవుల తేడా లేదు. దారిద్ర్యాల, ధన సంపదల తేడా లేదు. దేవుని ముందు అందరూ సమానులే. ఇక్కడ ఎవరూ క్షూద్రులు కారు బ్రాహ్మణులు కారు. ఖుర్ఆన్ అందరూ చదవగలరు. నమాజు అందరూ చదవగలరు. అందరి మధ్యా సంబంధాలు ఏర్పడగలవు. విద్య నేర్చుకునే హక్కు అందరికీ ఉంది. అందరి హక్కులూ సమానమైనవే. రక్తం కూడా అందరిదీ సమానమే.

**మిత్రులారా!** ముహమ్మద్ సందేశ ఉపకారాలను మీ ముందు ఉంచాలని అనుకున్నాను. కాని సమయం లేక చింతిస్తున్నాను. స్త్రీలకు, బానిసలకు వారి హక్కులను ఇప్పించింది. మానవతా వాదులున్న యూరప్ లో కూడా ఇలాంటి ఆలోచన లేదు. కాని సమయం లేక చింతిస్తున్నాను. ప్రపంచంలో ప్రాపంచికత, ధార్మికతలలో పడి ప్రాపంచిక కార్యాలను, ధార్మిక కార్యాలను వేరు చేయడం జరిగింది. దైవాదేశాన్ని చక్రవర్తి ఆదేశాన్ని వేరు చేయడం జరిగింది. ప్రపంచాన్ని పొందే మార్గం వేరని, ధర్మాన్ని పొందే మార్గం వేరని భావించడం జరిగింది.

**యువకులారా!** ఇది చాలా పెద్ద పొరపాటు. ఈ పొరపాటు ప్రపంచమంతా వ్యాపించి ఉండేది. ముహమ్మద్ సందేశం దీన్ని తొలగించింది. ఏకాగ్రతతో, నిర్మలమైన మనస్సుతో ప్రాపంచిక కార్యాలను అల్లాహ్, ఆయన ప్రవక్త ఆదేశాలకు అనుగుణంగా నెరవేర్చడమే ధర్మం అని వివరించింది. అంటే అల్లాహ్ ఆదేశాల ప్రకారం ప్రాపంచిక కార్యాలు నెరవేర్చటమే ధర్మం. కొందరు ప్రజలు గుహల్లో కూర్చొని, ఏకాంతంగా ధ్యానంలో నిమగ్నమవటం, స్మరించటం, ప్రార్థించటం మాత్రమే ధార్మికతగా భావిస్తారు. స్నేహం, మిత్రులు, భార్యాబిడ్డలు, తల్లిదండ్రులు, జాతి, దేశం, ఆత్మరక్షణ, ఉపాధి, సంరక్షణ మొదలైనవన్నీ ప్రాపంచికతగా భావిస్తారు. ఇస్లామ్

https://teluguislam.net

ఈ వాస్తవాన్ని అందరి ముందూ పెట్టింది. దైవాదేశాల ప్రకారం వాటిని నెరవేర్చడమే ధార్మికత అని చాటి చెప్పింది.

ఇస్లామ్ లో సాఫల్యం రెండు విషయాలపై ఆధారపడి ఉంది. విశ్వాసం, సత్కార్యాలు. ఐదు విషయాలను విశ్వసించటాన్ని విశ్వాసం అంటారు. అల్లాహ్ ను, దైవదూతలను, దైవప్రవక్తలను, దైవ గ్రంథాలను, జాతకాన్ని విశ్వసించటం. ఈ ఐదు విషయాలను విశ్వసించడమే విశ్వాసం అనబడుతుంది. ఆచరణ దీని పైనే ఆధారపడి ఉంది. ఈ విశ్వాసం లేకుండా ఏ కార్యమూ స్వీకరించడం జరుగదు. రెండవది ఆచరణ - మనం చేసే పనులు, సత్కార్యాలు. ఇవి మూడు విధాలు, 1. దైవంతో సంబంధం ఉన్న ఆరాధనలు. 2. వ్యవహారాలు అంటే పరస్పర లావాదేవీలు, వ్యాపారం మొదలైనవి, దైవాదేశాల ప్రకారం వీటిని నెరవేరిస్తే న్యాయం ధర్మం కొనసాగుతుంది. 3. నైతికత అంటే చట్టపరంగా విధించబడని పరస్పర హక్కులు, ఆత్మీయతకు సమాజ అబివృద్ధికి ఇవి తప్పనిసరి. అంటే 1. విశ్వాసం 2. ఆరాధనలు 3. లావాదేవీలు 4. నైతికతలు. ఈ నాలుగు విషయాలే సాఫల్యానికి ప్రధాన మైనవి.

**యువకులారా!** నన్ను సూటిగా చెప్పనివ్వండి. మౌనం, ప్రశాంతం, ఒంటరితనం, ఏకాంతంగా జీవితం గడపటం ఇస్లామ్ కాదు. ఇస్లామ్ అంటే ప్రయత్నం, కృషి, ఆచరణ, నిబద్ధత. అది చావు కాదు జీవితం. అల్లాహ్ ఆదేశం:-

لَيْسَ لِلْإِنْسَانِ اِلاَّ مَا سَعى.(النجم-٣٩)

**మానవుడు ప్రయత్నించినదే అతనికి లభిస్తుంది.(అన్నజ్మ్-39)**

كُلُّ نَفْسٍ بِمَا كَسَبَتْ رَهِيْنَةً.(المدثر-٣٨)

**ప్రతి ప్రాణి తన ఆచరణకు బదులు తాకట్టుగా ఉంది.(అల్ ముద్దస్సిర్-38)**

https://teluguislam.net

ఇస్లామ్ అంతా కృషిప్రయత్నాలే. కాని ఏకాంతంగా కూర్చొని కాదు. మైదానంలోకి రావాలి. ప్రవక్త(స) జీవిత చరిత్ర మన ముందు ఆదర్శంగా ఉంది. ఆ తరువాత నలుగురు ఖలీఫాల జీవితం మన ముందు ఉంది. ఇవన్నీ మనకు ఆదర్శాలు. ఇందులోనే మన సాఫల్యం ఇమిడి ఉంది. ముక్తి మార్గం ఇదే. ఇదే అభివృద్ధి పథం. ముహమ్మద్(స) సందేశం బుద్ధుని సందేశంలా కోరికలను అణచివేసేది కాదు. సరైన కోరికలను సరైన విధంగా తీర్చుకోవడం ముహమ్మద్ సందేశం. ఈసా(అ) సందేశంలా ధనసంపదలను, శక్తులను నీచంగా చూచేదిగా, నిషేధించేదిగా లేదు. వాటిని సంపాదించే, ఖర్చు చేసే మార్గాలను సంస్కరించింది. వాటిని ఖర్చు చేసే విధానాన్ని, సందర్భాన్నీ నిర్ణయించింది.

**మిత్రులారా!** విశ్వాసం, దాని ప్రకారం సత్కార్యం అనేదే ఇస్లామ్. ఇస్లామ్ అంటే ఆచరణ. ఆచరణను విస్మరించటం కాదు, విధులను నిర్వర్తించాలి. విధుల నుండి తప్పించుకోవటం కాదు, వీటి గురించి ప్రవక్త(స) జీవితంలో, ప్రవక్త(స) అనుచరుల జీవితంలో మనకు ఎన్నో ఆదర్శాలున్నాయి. వాటి చిత్రం ఇలా ఉంది,

مُحَمَّدٌ رَسُولُ اللهِ وَ الَّذِينَ مَعَهُ اَشِدَّاءُ عَلَى الْكُفَّارِ رُحَمَاءُ بَينَهُمْ، تَرَاهُمْ رُكَّعًا سُجَّدًا يَبْتَغُونَ فَضْلاً مِنَ اللهِ وَ رِضْوَانًا.(لفتح-٢٩)

**ముహమ్మద్ అల్లాహ్ ప్రవక్త, ఆయన వెంట ఉన్నవారు అవిశ్వాసుల పట్ల కఠినులుగానూ, పరస్పరం కరుణామయులుగానూ ఉంటారు, నీవు వారిని చూసినపుడు వారు రుకూ, సజ్దాలలో, అల్లాహ్ అనుగ్రహాన్నీ, ఆయన ప్రసన్నతనూ అర్థించటలో నిమగ్నులై ఉండటం కనిపిస్తుంది.(అల్ఫత్ హు-29)**

సత్యతిరస్కారుల పట్ల పోరాటం కూడా ఉంది. పరస్పరం సహృద్భావం, ప్రేమాభిమానాల భావనలు కూడా, దైవం ముందు రుకూలు, సజ్దాలు కూడా

https://teluguislam.net

చేస్తారు. ప్రాపంచికపరంగా దైవకారుణ్యాన్ని, ఆయన ఉపాధిని కూడా ఆశిస్తారు. అయితే అది కూడా ధర్మం ప్రకారమే.

رِجَالٌ لَا تُلْهِيهِمْ تِجَارَةٌ وَ لَا بَيْعٌ عَنْ ذِكْرِاللهِ.(النور-۳۷)

**వీరు ఎలాంటి వారంటే, వీరి వ్యాపారం, లావాదేవీలు వీరిని దైవధ్యానం నుండి వేరు చేయలేవు.(అన్నూర్-37)**

వ్యాపారం, వ్యవహారాలు,లావాదేవీలు కూడా కొనసాగుతున్నాయి. దైవధ్యానం, దైవస్మరణ కూడా కొన సాగుతుంది. వీరు ఒకదాన్ని వదలి రెండవ దాన్ని వెదకరు, రెంటినీ తమ వెంట ఉంచుతారు. ముస్లిములకు రూమీలకు యుద్ధం జరిగింది. ప్రవక్త (స) అనుచరులు సైనికులుగా ఉన్నారు. రూమీల సైన్యాధిపతి ముస్లిమ్ సైనికుల పరిస్థితిని గమనించటానికి ఇస్లామీయ కేంప్ లోనికి ఇద్దరు గూఢచారులను పంపిస్తాడు. వారు వచ్చి ముస్లిముల పరిస్థితి చూసి, చాలా ప్రభావితులై తిరిగి వెళ్ళిపోతారు. వారు రూమీల సైన్యాధిపతితో వీరు ఎలాంటి సైనికులు, రాత్రి దైవాన్ని ప్రార్థిస్తున్నారు, పగలు ప్రయాణిస్తున్నారు, అని ఆశ్చర్యం వ్యక్తం చేసారు. ఇదే ఇస్లామీయ జీవితం.